# నెల ఆఖరి రోజు

రచన : శ్రీమతి సులోచన

సూర్యుడు ఇంకా ఉదయించలేదు. ఉదయించక పోయినా మంచం మీదనుంచి లేవక తప్పదు. ఉదయించిన తరువాత కూడా కొంతమంది నిద్రపోతారు. వాళ్ళతో తమకు సామ్యమా? అంటుంది కాంతారావు భార్య. 'అసలు అటువంటి వాళ్ళంటే ఆమెకు తగని మంట పిల్లల్నికూడా నిద్ర పోనివ్వదు - సూర్యుడు ఉదయించాక.

కాంతారావు నిద్రనుంచి లేచాడు.

ఆరోజు ఎన్నో తారీఖో అతనికి బాగా జ్ఞాపకం చాలీ చాలని జీతం తెచ్చుకొనే ఉద్యోగస్థునెల చివరి రోజుల తారీఖులు క్యాలెండరు చూసేపని లేకుండానే గుర్తు ఉంటాయి. జైల్లోంచి బయట పడేవాడు రోజులు లెక్క పెట్టుకున్నట్టు - వాళ్ళూ దారిద్ర్యం అనే చీకటే గహ్వరంలోంచి తాత్కాలికమైన విడుదలకు పొందేందుకు రోజుల్ని లెక్క పెట్టుకోవటం కద్దు.

కాంతారావు నిద్రనుంచి లేచి. ముఖం అద్దంలో చూసుకోకుండానే - పండ్లపొడి డబ్బా తీసుకొని బావి దగ్గరకు వెళ్లాడు.

పాపాయి కేరింతలు కొడుతో తండ్రి దగ్గరకు వొచ్చేందుకు నేలమీద పాకుతున్నాడు. వాడి అవస్థ చూడలేక రెండో పిల్లవాడు వాడ్ని చంకన వేసుకున్నాడు. అయినప్పటికీ వాడు తండ్రికేసి చూస్తో నవ్వుతున్నాడు.

తల్లి పొయ్యిలో నిప్పు రాజేస్తూంది.

పెద్దపిల్ల బయట కేసి ఊడుస్తూంది.

సూర్యుడు ఉదయించాడు. ఎండ కిటికీలోంచి గదిలోకి పడుతోంది. కాంతారావు ముఖం కడుక్కొని గదిలోకివొచ్చి కుర్చీలో కూర్చున్నాడు.

భార్య కాఫీనీళ్లు పొయ్యిమీద పెట్టి భర్త ఉన్న గదిలోకి వొచ్చింది.

'ఏమండీ! చిల్లరడబ్బు లేమైనా ఉన్నాయా?'

కాంతారావు భార్యవంక 'ఎందుకు?' అన్నట్టు చూశాడు.

'ఇంట్లో ఆముదంలేదు. ఎండు మిరపకాయలు, చింతపండు, ఉప్పుకూడా లేవు. ఇవాళ వంట చేయటం ఎట్లా?'

ఆవేళ నెల ఆఖరి రోజని ఆమెకు తెలుసు. నెల ఆఖరి రోజున మామూలు ఉద్యోగస్థుని దగ్గర డబ్బు ఉండదనే విషయం తెలియక కాదు. కాని కాంతారావు దగ్గర నెల ఆఖరి రోజునకూడా దాదాపు అయిదు రూపాయలవరకూ వుంటూ ఉంటాయి. ఆ ఉద్దేశ్యంనే ఆమె నోరుతెరచి అడగటం జరిగింది. అదీ కాక నిన్న భర్తజేబులో అయిదురూపాయల కాగితం ఉండటాన్ని కూడా ఆమె నేత్రపర్వంగా చూసింది. అటువంటప్పుడు అడగటంలో తప్పు ఏముంది?,

'చిల్లరలేదు.' అన్నాడు కాంతారావు గంభీరంగా.

'మరి ఎట్లా?' అంతకంటె గంభీరమైన ముఖంపెట్టింది కాంతారావు భార్య.

'సరే. అబ్బాయిని పంపు సంచీఇచ్చి' కాంతారావు కుర్చీలోంచి లేచాడు. రెండో పిల్లవాడు సంచీ పట్టుకొని తండ్రివెంటే బయలు దేరాడు.

ఆ వీధి చివర కోమటి కనకయ్య దుకాణం ఒకటి ఉంది. ఆ పేటలో అదొక్కటే చిల్లరకొట్టు, కాంతారావు నెల మొదటివారంలోనే పెద్దబజారు కొట్లలో నెలకు సరిపోను సరుకులు తెచ్చుకుంటాడు. ఇక ఎప్పుడన్నా అవసరాలొస్తేతప్ప కనకయ్య కొట్టుకు వెళ్ళడు. ప్రస్తుతం కాంతారావు దగ్గర చిల్లి కానీలేదు. నిన్ననే అయిదు రూపాయలు ఒక మిత్రునికి పాత బాకీక్రింద అత్యవసరమైన పరిస్థితుల్లో ఇచ్చాడు. మరి ఎట్లా? కనకయ్య అప్పుగాయిస్తాడో లేదో! తను ఎన్నడూ అప్పుగా తీసుకోలేదు. ఏం చేయటం? ఆలోచిస్తూ కనకయ్య కొట్టు దగ్గరకు చేరుకున్నాడు. అప్పుడే ఎవరో ఒక వ్యక్తి కొబ్బరినూనె పోయించుకుని ఆరు అణాలన్నర యిచ్చి వెళ్ళాడు.

కాంతారావు కావాల్సిన సరుకులు చెప్పాడు. కనకయ్య పొట్లాలుకట్టి సంచిలో పెట్టాడు. కాంతారావు

కొడుకు సంచీని భుజానికి తగిలించుకున్నాడు. ఇంటికి వెళ్ళేందుకు కాంతారావు ప్రక్కజేబులో చేయిపెట్టి—

'మొత్తం ఎంత అయింది!' అన్నాడు ఠీవిగా.

'రూపాయి బేడా అర్ధణా!'

'అయితే సరే! నీదగ్గర చిల్లర ఉందా?'

'ఎంతదీ!'

'పది రూపాయలది'

కనకయ్య గల్లాపెట్టె ఒక్కసారి కదిలించి చూసి, క్రింది పెదిమ విరిచి—

'లేదండీ! పోనీ, సాయంత్రం అబ్బాయిచేత పంపించండి.' అన్నాడు.

పాచిక పారినందుకు కాంతారావు మనస్సులో అమితంగా ఆనంద పడ్డాడు. వెంటనే ఇంటికి వొచ్చాడు భార్య కాఫీ ఇచ్చింది. త్రాగి కప్పు క్రిందపెట్టాడు.

కాంతారావు మనస్సు హాయి అనిపించింది. నెల ఆఖరిరోజున సంభవించే ఉపద్రవాలలో తను ఒక ఉపద్రవాన్నుంచి తప్పించుకున్నాడు.

రెండో పిల్లవాడు పుస్తకాలు చేతిలో పుచ్చుకొని బళ్ళోకి వెళ్ళేందుకు తయారైనవాడై దిక్కులు చూస్తూ తండ్రి ఎదుట నిలబడ్డాడు. కాంతారావు కొడుకు ఏదో అడగటానికి ముఖమోట పడుతున్నాడని గ్రహించాడు.

'ఏం కావాలిరా!'

'పంతులుగారు...జీతం...తీసుక రమ్మన్నారు.

'అప్పుడే నెల అయిందిరా!' కసురుకున్నాడు కాంతారావు.

అయిందన్నట్టు వాడు తల ఆడించాడు.

'నెల ఏ తారీఖుతో అవుతుంది'

'ఇరవై అయిదో తారీఖుతో—'

'ఊఁ! ఎంత జీతం?'

'మూడు రూపాయట'

'చిల్లర లేదన్నా డని మీ పంతులతో చెప్పు.'

కాంతారావు రెండో పిల్లవాడు చీమనడకతో బళ్ళోకి వెళ్ళాడు. మరికొన్ని నిముషాల అనంతరం పుస్తకాలు చేత్తో పట్టుకొని పెద్దపిల్లవొచ్చి నిలబడింది.




SEENU & CO., 28 K. TANDAVARAYA GRAMANI ST. MADRAS-21.
GRAMS: "ORCAS" (ESTD 1946) PHONE 55357.
BRANCH: SINGAPORE-8 (CEYLON) AGENTS: N.C.M. STORES 82, MAIN ST. COLOMBO-11.
(ADVT. PERMITTED UNDER G.O.MS. NO 1121 HEALTH.)

'ఏం కావాలమ్మా!' అన్నాడు కాంతారావు బలవంతాన సహనాన్ని పెంచుకుంటూ.

'ఒక పెన్సిలు కావాలి నాన్నా!'

'ఇవాళ చిల్లర లేదమ్మా! రేపు కొనుక్కుందువు గానిలే!'

ఏమనలేక ఆ పిల్ల సాగారి పోయింది.

కాంతారావు నిట్టూర్పు విడుస్తూ కుర్చీలో కూర్చుండి పోయాడు. నెలలో ఆఖరిరోజు ... ఈ రోజు జీవితం తనకి కొత్తకాదు. కాని ఇవాళ ఏమిటో అంతా విసుగ్గా ఉంది. ఇట్లా ఈ విధంగా తను ఎంత మందికి ఎన్ని అబద్ధాలు చెప్పాలో, అవతలవాళ్ళ అగత్యాలను వాయిదా వెయ్యాలో ... కనీసం ఆ రామచంద్రం కనపడినా బాగుండు. తనకి ఇవ్వాలసిన పది రూపాయలు ఇచ్చి వేయొచ్చు. వాడెందుకు కనబడుతాడు? నెలలో ఆఖరి ఆఖరి రోజని వాడికిమట్టుకు తెలియదూ!

'బాబువారూ...' పాలమనిషి వొచ్చి నిలబడింది.

'రేపు మా చిన్నమ్మాయిని అత్తగారి ఇంటికి పంపుతున్నాను. ఒక్క అయిదు రూపాయలుంటే సర్దండి.'

'ఏదీ నాదగ్గర చిల్లరలేదు. పెద్ద నోటుఉంది. రేపు ఉదయం కనబడు.'

పాలమనిషి ఏం మాట్లాడలేక పోయింది. కాళ్ళీడ్చుకుంటూ బయటికి వెళ్ళింది.

పదిగంటలకు నాలుగు మెతుకులు తిని కాంతారావు ఆఫీసుకు వెళ్ళేందుకు గడపదాటి బజారు కొచ్చాడు. అట్లా వొచ్చీ రావటంతో నీలకంఠేశ్వరరావు అగపడ్డాడు. కాంతారావు హృదయం కడ బట్టింది. వెధవది తను ఇవాళ ఎవరిముఖం చూశాడో లేచిన దగ్గర్నుంచీ అప్పులవాళ్ళ కళ్ళ బడటమే! నీలకంఠేశ్వరరావుకు పదిహేను రూపాయలు ఇవ్వాలి. వాడి గుడ్డల విప్ప కొట్లో బాకీవేయించి ఒక చీర తెచ్చాడు భార్యకు.

'ఏమండీ కాంతారావుగారూ! ఆ బాకీ పంపించనే లేదు. మర్చి పోయారేమో!'

'లేదండీ. చిల్లరలేదు. సాయంత్రం మార్చి మీడబ్బు మీకిచ్చి పోతాను.'

'సరే.'

కాంతారావు గబగబానడవ నారంభించాడు. ఇంకా ఎవరేనా ఉన్నారా ఇట్లా బజార్లో నిలబెట్టి గుడ్డలు దీస్తూన్నట్టు అడిగేవాళ్ళు. మర్రిచెట్టు దగ్గరకు వెళ్ళగానే వెళ్ళకట్టు వెంకటస్వామి సంగతి జ్ఞాపకం వొచ్చి ఆ బజారుకేసి వెళ్ళటం మానుకొని — మరో బజారున సాధ్యమైనంతత్వరలో అయిదు నిముషాలు ముందుగానే ఆఫీసుకు చేరుకున్నాడు.

'ఇవాళ అప్పుడే వొచ్చారేం బాబుగారూ!'అన్నాడు ఆఫీసు ప్యూను ముసలయ్య.

'ఏదో వొచ్చాను' నిర్లక్ష్యంగా జవాబు చెప్పాడు కాంతారావు. ఇంకా ఉద్యోగస్థులు ఎవ్వరూ రాలేదు. ముసలయ్య తన పనిచేయడం ఆపేసి కాంతారావు వంక అపేక్షగా చూస్తున్నాడు. అది గమనించిన కాంతారావుకు మహ చెడ్డ చిరాకు వేసింది.

'ఏం ముసలయ్యా అట్లా నుంచున్నావు?'

'మిమ్మల్ని నిన్నటినుంచీ అడగాలనుకుంటున్నానండీ—'

'ఏ విషయాన్ని గురించి'

'విషయం ఏమీ లేదు లెండి. వొచ్చేవారంలో మా అబ్బాయి పెళ్ళి. మీరు కాస్త సహాయం చేయాలి. సుబ్రహ్మణ్యంగారినీ, ఆదినారాయణ రావుగారినీ, సోమయాజులుగారినీ అడిగాను వాళ్లు తలా రెండూ, మూడూ రూపాయలు ఇచ్చారు. మీరుకూడా మీకుతోచినంత...'

'ఓహో...ఇవాళ నాదగ్గర చిల్లరలేదు ముసలయ్యా! రేపో ఎల్లుండో యిస్తానులే.'

'సరే లెండి. ఇంకా పెళ్ళి వారంరోజులు ఉంది లెండి.' తనపనిలో తాను నిమగ్నుడయ్యాడు ముసలయ్య.

పదిన్నరకు దాదాపు అందరు ఉద్యోగస్థులూ వొచ్చారు, ఎవరి పనుల్లో వారు నిమగ్నులయ్యారు, కాంతారావు కూడా తన పనిలో తానువుండిపోయాడు.

మధ్యాహ్నం ఇంటర్ వెల్ కు కాంతారావును ఇద్దరు మిత్రులు కాఫీకి లాక్కెళ్ళారు, కాంతారావు వాళ్ళతో పాటు కాఫీకి వెళ్ళేందుకు సంశయించాడు. కాని వాళ్లు వొదిలిపెట్టలేదు. అతని భయం ఏమిటంటే - బిల్లు తను చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందేమోనని భయపడినట్టుగానే అటువంటి పరిస్థితే ఏర్పడింది.

(తరువాయి 17 వ పేజీ)

(13 వ పేజీ తరువాయి)

సర్వర్ బిల్లు ట్రాయర్ మీద వేసి వెళ్ళాడు. ఆ బిల్లు ముగ్గురి మధ్యా పడి ఉంది. అందులో ఒక వ్యక్తి కాఫీ ఆలస్యంగా త్రాగుతున్నాడు. ఇంకొకతను కాఫీ త్రాగుతో బజారు కేసి చూస్తున్నాడు - ఏదో వింతని చూస్తున్నట్టు. కాంతారావుకి ఏం పాలు పోవటం లేదు. గతిలేక బిల్లు తీసుకున్నాడు. కాంతారావు బిల్లు తీసుకోగానే ఆలస్యంగా కాఫీ చప్పరించే మిత్రుడు గబుక్కున సెకండ్లుమీద కాఫీ పూర్తి చేసి కప్పు ట్రాయరుమీద పెట్టాడు. బజారువంక చూసే మిత్రుడు గిరుక్కున తల ఇటు తిప్పాడు. కాంతారావుకు చెమట్లు కారుతున్నాయి బిల్లు చెల్లించటం ఎట్లా అని. ఆ అయ్యరు అప్పు ఇచ్చే రకం కాదు. తీరా క్యాషియర్ దగ్గరకు వెళ్ళి ఖాళీ జేబులు దులిపితే హాస్యాస్పదంగా ఉంటుంది. ఈ విపరీత విపత్కరమైన ఆపదనుంచి తప్పుకోవడం ఎలా?

'వెళదామా?' అన్నాడు, ఒక మిత్రుడు లేవబోతూ.

కాంతారావు జేబులో చేయి పెట్టి వెతుకుతూ - 'బ్రదర్ చిల్లర లేదురా. వంద రూపాయల నోటువుంది' అన్నాడు.

ఆ ఇద్దరూ ఒకరి ముఖాన్ని ఒకరు ఒకసారి చూసుకొని - అందులో ఒక మిత్రుడు కాంతారావు చేతిలోంచి ఆ బిల్లును తీసుకున్నాడు. లాటరీలో లక్ష రూపాయలు వచ్చినంత సంతోషమైంది కాంతారావుకి.

ఆ సాయంత్రం అయిదు గంటలకు ఆఫీసునుంచి బయట పడ్డాడు కాంతారావు. త్వరగా యింటికి చేరుకోవాలనే ఉద్దేశ్యంతో గబగబ నడవ నారంభించాడు. సెంటర్‌లోకి రాగానే అతనికి హఠాత్తుగా రామచంద్రం అగుపించాడు. అతనిలో సంతోషం ఒక్కసారి ఉరక వెత్తింది. వాడ్ని కేక వేశాడు.

'ఏంరా ముఖం తప్పించి వెళుతున్నావు?'

'లేదురా. అవసరమైన పనిమీద వెళుతున్నాను.'

'సరే. ఆ పది రూపాయల మాట ఏం చేశావు?'

'ఏ పది రూపాయలు?'

'జ్ఞాపకం లేదా?'

'ఓహో - ఊఁ! జ్ఞాపకం ఎందుకు లేదు. ఇస్తాను. ఏదీ నాదగ్గర చిల్లర లేదు. వంద రూపాయల నోటు వుంది. మార్చి రేపు ఇస్తానులే. వస్తా?'

రామచంద్రం వెళ్ళాడు.

ఆ జవాబు కాంతారావుకు చెంపమీద ఛెళ్ళున కొట్టినట్టుగా అయింది. నిజంగా వాడి దగ్గర వంద రూపాయల నోటు ఉందా? లేదా? తను నాటకం ఆడుతున్నట్టు వాడూ నాటకం ఆడుతున్నాడా? అన్నట్టు వాడికీ యివాళ నెలలో ఆఖరు రోజేగా...

కాంతారావు మనసు కుంచుకు పోయింది.

త్వరలో నడిచి యింటికి చేరుకున్నాడు.


ఇంట్లో సందడిగా వుంది. ఎవరో బంధువులు వొచ్చినట్లున్నారు. బంధువులే! కాంతారావు హృదయం ఒక్కసారి గాలిలో దీపంలాగు కొట్టుకుంది.

'బావా! ఇంత ఆలస్యంగా వొచ్చావేం?' శంకరం గాడు పలుకరించాడు. బావమర్దిని చూడగానే కాంతారావుకు సినిమా హాళ్ళూ, అందులో ఆడే సినిమాలూ రిక్షాలూ, జట్కాలూ, డ్రింక్ షాపూ, టీ దుకాణమూ, ఒక్కసారి కళ్ళముందు తిరిగాయి. జేబులో వున్న ఖాళీ ప్రదేశాన్ని తలచుకోగానే నిజంగా కళ్లు తిరిగినంత పనైంది కాంతారావుకు. బావమర్ది అసలు కేవలం సినిమాలు చూచేందుకే నెలకు ఒకటి రెండు సార్లు ఆ పల్లెటూరినుంచి వొస్తాడు. మరి ఇవాళ ఎట్లా? వాడు మొట్టమొదట వేసిన ప్రశ్నలోకూడా 'ఇంత ఆలస్యంగా వొచ్చేవేం? సినిమాకు వేళ కాలేదూ!' అన్న ధ్వని ఉంది. సినిమాకు తీసుకెళ్ళంది వాడు వొదిలిపెట్టడు.


'ఏవే బజార్లో పనులుండి ఆగాను. సరే - నువ్వు ఎప్పుడొచ్చావు! అంతా కులాసేనా?'

(సశేషం)

SPECIAL CONCESSION



స్విస్ మెక్ రిస్టు వాచీలు, 5 ఏళ్లు గ్యారంటీ, గుండ్రము లేక చదరపు సైజు 18; 5 జుయెల్స్ లేడిస్ లేక జెంట్స్ రు. 20. 15 జుయెల్స్, వాటర్ ప్రూఫ్ 34/-17 జుయెల్స్ 40/- రెక్టాంగ్యులర్ 5జుయెల్స్ 24/- రోల్డ్ గోల్డ్ 28/-



టైంపీస్ 13/- పోస్టేజి 2/- ఇంగ్లీషులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు.

Correspondence in English.

**CALCUTTA WATCH CO (Sec 226).**

**Post-Box No. 12203 Calcutte 5.**